విశాలాంధ్ర
→ విశాఖపట్నం
→ అనకాపల్లి
→ అల్లూరి సీతారామరాజు

## ఆచార్య కె.వెంకటేశ్వర్లు మృతి పట్ల సీపీఐ సంతాపం

విశాలాంధ్ర - విశాఖ: రాజమండ్రిలో మంగళవారం ఉదయం మరణించిన ఆంధ్ర విశ్వ విద్యాలయం రాజనీతి శాస్త్ర విశ్రాంత ఆచార్యులు కె.వెంకటేశ్వర్లు (88) మృతి పట్ల సీపీఐ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి జేవీ సత్యనారాయణ మూర్తి, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు సంతాపం తెలిపారు. వెంకటేశ్వర్లు ఏయూలో వార్డెన్‌గా, ప్రిన్సిపాల్‌గా, సిండికేట్ సభ్యులుగా, ఆచార్యులుగా విధులు నిర్వహించారని తెలిపారు. వీరికి ఒక కుమార్తె లక్ష్మి, ఇద్దరు కుమారులు రజని, శ్రీనివాస్‌లు ఉన్నారని, వీరి సతీమణి కూడా గతంలోనే మరణించారని, మంచి నిబద్ధత గల వామపక్ష వాదిగా, గొప్ప రాజనీతి ఆచార్యులుగా ప్రసిద్ధి పొందారని అన్నారు. ఆచార్య కె వెంకటేశ్వర్లు మృతికి ఆయన అనుంగ శిష్యుడు ఆచార్య చుంచు సుబ్రహ్మణ్యం సంతాపం తెలిపారు. ఏయూలో ఏఐఎస్ఎఫ్ నాయకులుగా ఉన్న తమలాంటి వారిని ఉన్నత విద్య కోసం ప్రోత్సహించిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు.

## సీఎం జగన్‌తోనే సంక్షేమ పాలన: ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి

విశాలాంధ్ర - జీకేవీధి: సంక్షేమ పాలన సీఎం జగన్‌తోనే సాధ్యమని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. మంగళవారం జీకేవీధి మండలం మొండిగెడ్డ పంచాయతీలో టోట్లగొండి, బూరుగుపకాల, కొత్తవడ, చెక్కలమడే, గుడివాడ గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించి సమస్యలను దశల వారీగా పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ శివరత్నం, ఎంపిపి బోయిన కుమారి, వైసిపి మండలాధ్యక్షులు బొబ్బిలి లక్ష్మణ్, వైస్ ఎంపీపీ సప్పాగెడ్డ ఆనంద్, సర్పంచ్ అడపా ప్రియాంక, విరోజీ నాగరాజు, వనపల కాసులమ్మ, దేశగిరి నాగులమ్మ, బబ్బిలి లక్ష్మి, కొర్ర సుభద్ర, పాంగి కృష్ణారావు, కంకిపాటి వీరేంద్రప్రసాద్, కుందరి రామకృష్ణ, ఎంపిటిసి సత్యనారాయణ, నాగమణి, జోరంగి సరస్వతి, అడపా లోవలక్ష్మీ, ఎంపిడిఒ ఉమామహేశ్వరావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఎఇ భగవంతరావు, పంచాయతీరాజ్ శాఖ ఎఇ జ్యోతిబాబు పాల్గొన్నారు.

## అస్వస్థతకు గురైై చికిత్స పొందుతున్న సువేన్ లైఫ్ సైన్సెస్ కార్మికుడు

విశాలాంధ్ర - పరవాడ: పరవాడ జేఎన్ ఫార్మాసిటిలోని సువేన్ లైఫ్ సైన్స్ పరిశ్రమలో ఈ నెల 7వ తేదీన అమోనియం గ్యాస్ పీల్చి ఎస్.అప్పారావు అనే కార్మికుడు అస్వస్థకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. విషయం తెలుసుకున్న ఫార్మాసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షుడు గనిశెట్టి సత్యనారాయణ విశాఖలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న అప్పారావును మంగళవారం పరామర్శించారు. విధి నిర్వహణలో ఎయిర్ సూట్ వేసుకొని పని చేస్తున్న అప్పారావు ఒక్కసారిగా కుప్పకూలి పడిపోయాడన్నారు. అనంతరం అతన్ని పరిశ్రమకు చెందిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కొంత సమయం ఉంచిన తర్వాత విశాఖలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించినట్లు చెప్పారు. సమగ్రమైన విచారణ జరిపించి సోషల్ ఆడిట్ నిర్వహించాలని, అప్పారావుకు మెరుగైన వైద్యం అందించాలని గనిశెట్టి డిమాండ్ చేశారు.

## హెచ్‌ఎంతో సహా నలుగురు ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు

విశాలాంధ్ర - పాయకరావుపేట: పట్టణంలోని ఇందిరాకాలనీలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న హెచ్‌ఎంతో సహా నలుగురు ఉపాధ్యాయులకు డిప్యూటీ డీఈవో ప్రేమ్ కుమార్ షోకాజ్ నోటీసులు జారీ చేశారు. పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఆయన మధ్యాహ్న భోజనం, లెసన్ ప్యానల్, టైం టేబుల్, పాఠశాల నిర్వహణ సక్రమంగా లేకపోవడంపై హెచ్ఎంను నిలదీశారు. హెచ్ఎం సుందర్రావు, ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, పద్మావతి, రమణారావులకు షోకాజ్ నోటీసులు జారీ చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కేఎన్ గాంధీ ఉన్నారు.

## కార్మిక సంక్షేమ బోర్డు నిధులను మళ్లించడం తగదు

విశాలాంధ్ర - నర్సీపట్నం: భవన నిర్మాణ కార్మిక, ఇతర నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డులోని నిధులను ప్రభుత్వం ఇతర పధకాలకు వాడుకోవడం వలన కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యుడు యల్.వి. రమణ అన్నారు. అనకాపల్లి జిల్లా నర్సీపట్నం మండలం గబ్బాడ గ్రామంలోని శ్రీ వినాయక భవన నిర్మాణ కార్మిక సంక్షేమ సంఘం సభ్యులు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన కొల్లు బాబులును పరామర్శించి, తోటి కార్మికునకు ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో అల్లు ఎరుకునాయుడు, రుత్తల ఎరుకు నాయుడు, పారుపల్లి రామకృష్ణ, ఆళ్ళ సత్తిబాబు, పిండి శ్రీను పాల్గొన్నారు.

## అనుమతి లేకుండా భారీ షాపు నిర్మాణం

విశాలాంధ్ర - పియం పాలెం: అంగ బలం, అర్థబలం ఉంటే మెయిన్ రోడ్డు మీద అయినా నిర్మాణాలు సాగిపోవచ్చు. మొన్నటి వరకు స్క్రాప్ షాప్ నడిచిన చోటే ఎలాంటి అనుమతి లేకుండా ఓ పెద్ద ఫర్నిచర్ షాప్‌ని నిర్మించడంపై సర్వత్ర విమర్శలు వెలువెత్తుతున్నాయి. వుడా కాలనీ మెయిన్ రోడ్ పాత పోలీస్ స్టేషన్ సమీపంలో ఆంజనేయస్వామి గుడి దగ్గరలో స్క్రాప్ షాప్ ఉండేది. ఇప్పుడు కొత్తగా ఈ షాప్ నిర్మించారు. దీని వెనక కొంతమంది హస్తం ఉన్నట్లు ప్రచారం సాగుతుంది. ఈ స్థలం కూడా ప్రభుత్వానికి చెందినదిగా స్థానికులు తెలియజేస్తున్నారు. గతంలో పనిచేసిన టౌన్ ప్లానింగ్ అధికారులకు ఓ దళారీ ద్వారా భారీ మొత్తంలో ముడుపులు వసూళ్లు చేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. మధురవాడ జోన్లో ఎలాంటి ప్లాన్లు లేకుండా సచివాలయ ప్లానింగ్ సెక్రటరీల సాకారంతోనే అక్రమ నిర్మాణాలు సాగుతున్నాయని తెలుస్తుంది.

## 1/70చట్టానికి తూట్లు పొడుస్తున్న వైసీపీ నాయకులు

విశాలాంధ్ర - అరకులోయ: రాష్ట్రంలో వైసీపీ నాయకులు చట్టానికి తూట్లు పొడుస్తున్నారని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్టీ సెల్ చైర్మన్ పాచిపెంట శాంత కుమారి అన్నారు. మంగళవారం అరకులోయ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆమె విలేకరులతో మాట్లాడారు. వైసీపీ నాయకుల భూ కబ్జాలు ఇతర అంశాలపై హైకోర్టు సిటింగ్ జడ్జితో విచారణ జరిపించి గిరిజన హక్కులు, చట్టాలు కాపాడాలని ఆమె డిమాండ్ చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో బినామీ అక్రమ కట్టడాల జోరు రోజురోజుకు పెరుగుతున్న వాటిని నిలుపుదల చేయడంలో అధికారులు పూర్తిగా విఫలం అవుతున్నారని ఆమె విచారం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అరకు పార్లమెంట్ ఉపాధ్యక్షులు సాయిబాబా, అరకులోయ మండల అధ్యక్షులు బోయ మోహనరావు, డుంబ్రిగూడ మండల అధ్యక్షులు గొల్లూరి దయానిధి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొల్లూరి పద్మ, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## యువశక్తిని విజయవంతం చేయాలి

విశాలాంధ్ర - కొమ్మాది: రణస్థలంలో ఈ నెల 12న జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తలపెట్టిన యువ శక్తి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని భీమిలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ సందీప్ పంచకర్ల సూచనల మేరకు ఒమ్మి దేవి యాదవ్ ఆధ్వర్యంలో ప్రచారం చేపట్టారు. మన యువత మన భవిత కార్యక్రమంతో రాష్ట్ర ప్రభుత్వానికి కనువిప్పు కలిగేలా ఈ కార్యక్రమం చేపడుతున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆకుల శివ, వి.సురేష్, యడ్ల గణేష్ యాదవ్, సాగర్, శ్రీను, విజయ్ ప్రసాద్, వెంకట్ సాయి, పంచాదర్ల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనుల పరిశీలన

విశాలాంధ్ర - మల్కాపురం: విశాఖ వెస్ట్ ఇంచార్జి ఆడారి ఆనందకుమార్ సహకారంతో 58వ వార్డ్ కార్పొరేటర్, స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యులు, టౌన్ ప్లానింగ్ చైర్మన్ గులిగిందల లావణ్య ఆదేశాల మేరకు పాత్రుడు కాలనీలో చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆ వార్డు అధ్యక్షులు గులిగిందాల కృష్ణ పరిశీ లించారు. ఆయన వెంట నాయకులు, వెంకటేశ్వరావు, గురుమూర్తి, శ్రీను, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

విశాలాంధ్ర - కూర్మన్న పాలెం: జీవీఎంసీ 87వ వార్డులో పలు అభివృద్ధి పనులకు విశాఖ నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి, వార్డు కార్పొరేటర్ బోండా జగన్‌తో కలసి నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయటమే తమ లక్ష్యమని అన్నారు. కార్యక్రమంలో 87వ వార్డు వైసీపీ ఇన్‌చార్జి కోమటి శ్రీనివాసరావు, ఐఎన్‌టీయూసీ జాతీయ ప్రధాన కార్యదర్శి మంత్రి రాజశేఖర్, గాజువాక జోన్ - 6 మున్సిపల్ కమిషనర్ పొందూరి సింహాచలం, ఈఈ ప్రసాద్ బాబు, ఏఈ తులసి, కోమటి రమాదేవి, చిత్రాడ వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

## జీవో నెం.1ను వెనక్కు తీసుకోవాలి

విశాలాంధ్ర - హుకుంపేట: మండల పరిధిలో గల చీకు మద్దుల పంచాయితీ చీకుమద్దుల, రంగరాజుపల్లి, బొడ్డపాడు గ్రామాలలో జగన్ తెచ్చిన జీఓ నంబర్ 1 కాపీలను గిరిజనులు సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో భోగి మంటల్లో వేసి కాల్చివేశారు. వైస్ ఎంపీపీ, సీపీఎం మండల నాయకులు సూడిపల్లి కొండలరావు మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు చెల్లించాలని, కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు మజ్జి చిట్టిబాబు, వైసీపీ నాయకులు గెమ్మెలి కామేశ్వరరావు, రంగరాజు పల్లి వార్డ్ మెంబర్ గెమ్మెలి బొజ్జమ్మ, రంగరాజు, పల్లి ప్రజలు ఎర్రన్న, రాము, చిన్నమ్మి, భీమేశ్వరరావు, బాలన్న యువత రాజు, నాగ భూషణ్, వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.

## పొలంబడి ప్రాముఖ్యతపై అవగాహన

విశాలాంధ్ర - రాంబిల్లి: మండలంలో మర్రిపాలెం గ్రామంలో మంగళవారం పొలంబడి సమావేశం నిర్వహించారు. డాట్ శాస్త్రవేత్త డాక్టర్ గౌరీ మాట్లాడుతూ పొలంబడి ప్రాముఖ్యత, శత్రు, మిత్ర పురుగుల గుర్తింపు, సమగ్ర తెగులు నివారణ, సమగ్ర పోషక నిర్వహణ పద్ధతుల గురించి తెలియజేశారు. రబీలో వరి పంటకు మొవ్వ పురుగు ఆశించిందని రైతులు తెలియజేశారు. దీని నివారణకు కార్టప్ హైడ్రో క్లోరైడ్ వాడాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం ఏడీ విజేత, మండల వ్యవసాయాధికారి సుమంత, ఏఈఓ ప్రసాద్, ఎంపీఈఓ, వీఏఏలు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ముగిసిన పాత్రికేయుల క్రీడా సంబరాలు



విశాలాంధ్ర - విశాఖ సిటీ: సమాజం కోసం నిరంతరం అంకిత భావంతో విధులు నిర్వహించే జర్నలిస్టులు క్రీడల్లో కూడా అదే స్ఫూర్తితో పాల్గొనడం అభినందనీయమని నగర పోలీస్ కమిషనర్ సి హెచ్.శ్రీకాంత్ కొనియాడారు. వైజాగ్ జర్నలిస్టులు ఫోరం, సిఎంఆర్, ఇంటర్ మీడియా స్పోర్ట్స్ మీట్‌లో భాగంగా సుమారు పది రోజుల పాటు నిర్వహించిన పాత్రికేయుల క్రీడల ముగింపు వేడుకల్లో సీపీ పాల్గొన్నారు. నగర శాంతిభద్రతల పరిరక్షణలో జర్నలిస్టులు అందిస్తున్న సహకారం ప్రశంస నీయమన్నారు కార్యక్రవంలో నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, వైజాగ్ జర్నలిస్ట్ ఫోరం అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు పాల్గొన్నారు.

## అప్పన్న కొండపై సంబరాలు

విశాలాంధ్ర - సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామివారి ఆలయంలో ఈఓ త్రినాథరావు ఆదేశాలమేరకు ఈనెల 14న భోగి పండగ రోజున ప్రతి ఏడాది మాదిరిగానే సంక్రాంతి సంబరాలు జర గనున్నాయని ఏఈఓ నరసింహరాజు, పర్యవేక్షకులు పిల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఈనెల 16వ తేదీన గజేంద్ర మోక్షం ఉత్సవం జరగనుందన్నారు. అప్పన్న క్షేత్రంలో జరగనున్న ధారోత్సవాలను పురస్కరించుకుని మంగళవారం నుంచి ఈనెల 14వ తేదీ వరకు ఆలయంలో అన్ని ఆర్జిత సేవలను రద్దు చేసినట్లు పేర్కొన్నారు.

## త్రైత సిద్ధాంతమే ఆధ్యాత్మిక విద్య

విశాలాంధ్ర - అచ్యుతాపురం: త్రైత సిద్ధాంతమనునది ఆధ్యాత్మిక విద్యలో మూడవ సిద్ధాంతమని, సృష్టిలో పరమాత్మ నెలకొల్పిన మొదటి సిద్ధాంతమని తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ అవార్డు గ్రహీత ఆచార్య ప్రభోదానంద యోగీ శ్వరులు అన్నారు. త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రతి ఒక్కరూ చదివి దైవ జ్ఞానం పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంత ప్రభోద సేవాసమితి హిందూ జ్ఞాన వేదిక అధ్యక్షులు కె.త్రినాధరావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## కేజీహెచ్‌లో ఓపీ కౌంటర్ వికేంద్రీకరణకు ఆదేశాలు

### కలెక్టర్ డా. ఎ.మల్లికార్జున

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: కేజీహెచ్ ఆసుపత్రికి సంబంధించిన అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఎ.మల్లికార్జున వైద్యాధికారులకు సూచించారు. మంగళవారం ఉదయం కేజీహెచ్ సమావేశ మంది రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎం.ఆర్.ఐ. స్కానింగ్ మెషిన్ రావటానికి మరికొంత సమయం ఆలస్యం కారణంగా ప్రజలకు అసౌకర్యం కలుగకుండా అవుట్ సోర్సింగ్ ద్వారా సేవలను అందించాలని తెలిపారు. పీడియాట్రిక్ వార్డ్ నందు పీజి విద్యార్థులకు టాయిలెట్స్ కొరకు రూ.4 లక్షలు, కెజిహెచ్‌లో గల సుబ్బిరామిరెడ్డి సత్రం మరమ్మతులకు అనుమతి మంజూరు చేసారని అన్నారు. ఆసుపత్రి అభివృద్ధి నిధుల నుండి రూ. 50 లక్షలు, సిఎస్సార్ ద్వారా రూ.20 లక్షలు ఇస్తున్నట్లు తెలిపారు. హెచ్‌డీఎస్ సమావేశంలో 7 ఆసుపత్రులలో మొత్తం 73 పనులకు రూ.4,15,66,657/- లకు కలెక్టర్ అనుమతి మంజూరు చేసారు. ఈ సమావేశంలో ప్రాంతీయ కంటి ఆసుపత్రి సూపరింటెండెంట్ విశ్వామిత్ర, ప్రభుత్వ విక్టోరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ ప్రసాద్ ఉష, డీఎం హెచ్వో జగదీశ్వరరావు, ఏపీఎంఎస్ఐడీసీ ఈఈ బి.ఎ.నాయుడు, కమిటీ సభ్యులు కుమార్ రాజా, ఆనంద్ సింఘ్ పాల్గొన్నారు.

## మల్లయ్య సేవలు మరువలేనివి

### సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బాలేపల్లి

విశాలాంధ్ర - కొయ్యూరు: స్వర్గీయ కామ్రేడ్ బన్నిన మల్లయ్య సేవలు మరువలేనివని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బాలేపల్లి వెంకటరమణ పేర్కొన్నారు. కొయ్యూరు మండలం అంతాడ పంచాయతీ కొత్తపల్లి గ్రామంలో బన్నిన మల్లయ్య 16వ వర్ధంతిని కుటుంబ సభ్యులు పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రమణాపల్లి ఎంపీటీసీ ఇరువాడ సత్యవాణి అధ్యక్షతన నిర్వహించిన వర్ధంతి కార్యక్రమానికి బాలేపల్లి, అల్లూరి జిల్లా సహాయ కార్యదర్శి ఉల్లి సత్యనారాయణ ముఖ్య అతిథులుగా హాజరై మల్లయ్య స్మారక స్థూపం వద్ద నివాళు లర్పించారు. ఈ సందర్భంగా బాలేపల్లి మాట్లాడుతూ కమ్యూనిస్టుల పోరాట ఫలితంగానే మన్యంలో అనేక చట్టాలు రూపొంది అమల వుతున్నా యన్నారు. దివంగత మహానేతలు మేక సూరిబాబు, గొడ్డేటి దేవుడు, రామరాజ్యంల ఆధ్వర్యంలో నిరంతరం పేద ప్రజల పక్షాన పోరాడి ఎన్నో సమస్యలను పరిష్క రించిన ఘనత కమ్యూనిస్టులకే దక్కుతుం దన్నారు. ఈ కార్యక్ర మంలో సిపిఐ అనకాపల్లి జిల్లా సహాయ కార్యదర్శి రాము నాయుడు, జిల్లా రైతు సంఘం నేత శివలింగ కొండలరావు పార్టీ కొయ్యూరు మండల కార్యదర్శి ఇరువాడ దేవుడు, నేతలు కనకరాజు దివాణం నూకరాజు కుడుముల రాజు నానాజీ సత్యనారాయణ తదితర పలువురు పాల్గొన్నారు.

## 20 నుంచి విద్యార్థి సమరయాత్ర: చలసాని శ్రీనివాస్

విశాలాంధ్ర - విశాఖ: ఆంధ్రప్రదేశ్ హక్కులు, ప్రత్యేక హోదా, విభజన హామీల కోసం విద్యార్థి సమర యాత్రను హిందూపురం నుంచి ఇచ్ఛాపురం వరకు ఈ నెల 20 నుంచి చేపట్టనున్నట్టు ప్రత్యేక హోదా సాధన సమితి నేత చలసాని శ్రీనివాస్ తెలిపారు. విశాఖలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రత్యేక హోదా సాధించకపోతే రాష్ట్ర ప్రభుత్వం దోషిగా మిగిలిపోతుందని అన్నారు. బిఆర్ఎస్ పార్టీలోకి కొందరు వెళ్లారని, కేసిఆర్ మాట లకు గాయపడని ఆంధ్రులు ఎవ్వరూ ఉండరన్నారు. ఉమ్మడి ఆస్తుల విషయంలో కేసిఆర్ పట్టు విడుపులు చూపగలరా? అని నిలదీశారు. గతంలో అన్న మాటలకు కేసిఆర్ క్షమాపణ చెప్పి, చిత్తశుద్ధితో ఏపికి సహాయ పడగలరా? అని అడిగారు. పవన్ కల్యాణ్ ప్రత్యేక హోదా కోసం పోరాటానికి రావాలని కోరారు. తమ యాత్రకు అనుమతి ఇవ్వని పక్షంలో న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని స్పష్టం చేశారు. చంద్రబాబు, పవన్ కలిసి విభజన హామీల కోసం మాట్లాడాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో జాయింట్ సెక్రెటరీ కనిశెట్టి సురేష్ బాబు, సిపిఐ కార్పొరేటర్ ఏజే స్టాలిన్, అనకాపల్లి ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి జి.ఫణీంద్ర కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## మూతబడ్డ సుగర్ ఫ్యాక్టరీలను తెరిపించాలి

విశాలాంధ్ర - అనకాపల్లి: జిల్లాలో మూతబడిన తాండవ, ఏటికొప్పాక, తుమ్మపాల సుగర్ ఫ్యాక్టరీలను ప్రభుత్వ ఖర్చుతో ఆధునీకరించి చెరుకు రైతులను ఆదుకోవాలని ఏపీ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి మేక సత్యనారాయణ, చెరుకు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వేచలపు కాసుబాబు తదితరులు జిల్లా జాయింట్ కలెక్టర్ కల్పన కుమారికి వినతిపత్రం అందజేశారు. ఉమ్మడి విశాఖ జిల్లాలో గల నేల చెరుకు పంటకు అనుకూలమైనదని, అందువలనే ఈ ప్రాంతాల్లో రైతులు అధిక శాతం చెరుకు పంట పండిస్తారని అన్నారు. ఈ కార ణంగానే అనకాపల్లి జిల్లాలోనే నాలుగు సుగర్ ఫ్యాక్టరీలు వెలసాయి అన్నారు. రాజకీయ జోక్యం, పాలకవర్గాలు అసమర్థత, ఇతర కారణాలతో ఫ్యాక్టరీలకు నష్టం వాటిల్లిందన్నారు. ఫ్యాక్టరీలు పురాతన దశకు చేరడం వల్ల కూడా చక్కెర రికవరీ తగ్గి నష్టాలు వస్తున్నాయి అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం చిత్తశుద్ధితో ఫ్యాక్టరీలను ఆధునికరించి, సహకార రంగంలోని రైతుల భాగస్వామ్యంతో నడిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో రైతు నాయకులు వైఎన్ భద్రం, కోరుబిల్లి శంకర్రావు, ప్రజా రాజకీయ వేదిక నాయకులు కనిశెట్టి సురేష్ బాబు, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు కొణతాల హరినాథ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర భూ సర్వే పూర్తి చేయండి: ఐటీడీఏ పీఓ

విశాలాంధ్ర - పాడేరు: వివాదరహితంగా సమగ్ర భూముల రీ సర్వే పూర్తి చేయాలని ఐటీడీఏ పీఓ రోణంకి గోపాల క్రిష్ణ ఆదేశించారు. మంగళవారం ఐటీడీఏ కార్యాలయం డా.బి.ఆర్.అంబేద్కర్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. భూముల సర్వేలో అభ్యంతరాలుంటే మొబైల్ ట్రిబ్యునల్ ద్వారా అక్కడికక్కడే వివాదాలను పరిష్కరిస్తామని చెప్పారు. చింతపల్లి మండలంలో 180 రెవెన్యూ గ్రామాలలో 52,063 ఎకరాలు, జి. మాడుగుల మండలంలో 217 రెవెన్యూ గ్రామాలలో 51,206.63 ఎకరాలు, జి.కె.వీధి మండలంలో 135 రెవెన్యూ గ్రామాల్లో 63,484.31 ఎకరాలకు 8 సర్వే చేయవలసి ఉందని చెప్పారు. సర్వే బృందాలు ఉదయం 8 గంటలకు గ్రామాలకు చేరుకుని సర్వే ప్రారంభించాలన్నారు. ఈ సమా వేశం లో సర్వే సహాయ సంచాలకులు వై.మోహనరావు, తహశీల్దార్‌లు తదితరులు పాల్గొన్నారు.

## క్వారీ తవ్వకం వద్దు పర్యావరణమే ముద్దు

విశాలాంధ్ర - ఆనందపురం: మండలం చందక పంచాయతీ జగన్నాధపురం రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 1లో ఏనుగు కొండ క్వారీ గ్రావెల్ తవ్వకాలకు అనుమతులు ఇవ్వద్దంటూ జగన్నాధపురం గ్రామస్తులు అధికారులను నిలదీశారు. మంగళవారం క్వారీ తవ్వకాల అనుమతిపై జగన్నాధపురం గ్రామంలో మైనింగ్ అధికారులు డీఆర్వో శ్రీనివాస్‌మూర్తి, పొల్యూషన్ కంట్రోల్ అధికారి వెంకటేశ్వర్లు, మైనింగ్ అధికారి శాంతారావు ఆధ్వర్యంలో ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. సర్వేనెంబర్ 01 లో సుమారు 19.953 హెక్టార్లో గ్రావెల్ సంబంధించి ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించినట్టు తెలిపారు. జగన్నాధపురం గ్రామస్తులు మతికాన జట్లయ్య, పాండ్రంకి రామారావు, బాకురుపాలెం సర్పంచ్ ధవళ నాగేశ్వరరావు, రైతులు గొర్లె అప్పలనాయుడు, ఆల్తి రమేష్‌లు అధికారులతో మాట్లాడుతూ సర్వే నంబర్ 1లో సుమారు 40 మంది వరకు రైతులు పలు రకాల జీడి మామిడి తోటలు వేసుకొని జీవనోపాధి పొందుతున్నారన్నారు. కొండ గ్రావెల్ తరలించడానికి అనుమతులు ఇచ్చినట్లయితే కాలుష్యంతో పక్కన ఉన్న పంట భూములు కాలుష్యానికి గురవుతాయన్నారు.

## ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లింపు అన్యాయం

### దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు జేవి ప్రభాకర్

విశాలాంధ్ర - విశాఖ : ఎస్సి సబ్ ప్లాన్ నిధులు సుమారు 7 వేల కోట్ల రూపాయలను నవరత్నాలకు మళ్ళించారని దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు జేవి ప్రభాకర్ విమర్శించారు. దాబా గార్డెన్స్ అంబేద్కర్ విగ్రహం వద్ద మంగళవారం నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఎస్సి కార్పొరేషన్‌ని మాల, మాదిగ, రెల్లి కార్పొరేషన్లుగా విభజించి, ఇప్పటివరకు వాటికి ఒక్క రూపాయి కూడా కేటా యించలేదని అన్నారు. ఏఎంఎస్ అధ్యక్షులు బి.కల్యాణ రావు, దళిత జేఏసీ నాయకులు పతివాడ రాంబాబు మాట్లాడుతూ ఎస్సి కార్పొరేషన్ ద్వారా భూమి కొనుగోలు, రహదారులు, విద్యుత్, స్వయం ఉపాధి పథకాలకు నిధులు ఖర్చు పెట్టకుండా ఇతర కార్యక్రమాలకు నిధులు మళ్లించడం దుర్మార్గమని విమర్శించారు. డీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షులు ఎస్.రాజులు, కార్యదర్శి జి.రాంబాబు, ఉపాధ్యక్షులు ఎం సత్యనారాయణ మాట్లాడుతూ వేలాదిమంది విద్యార్థులు ప్రభుత్వ ఉద్యోగాలకు శిక్షణ కోసం వేలాది రూపాయలు ఖర్చు చేసి శిక్షణ తీసుకుంటున్నారని, ఎస్సి కార్పొరేషన్ నిధులను దారి మళ్లించడం వల్లే ఇలా జరుగుతోందని అన్నారు. ఏఐడిఆర్ఎఫ్ నాయకులు కోటేశ్వరరావు, భీమ్ సేన నాయకులు ఓంకార్, అంబేద్కర్ రాజకీయ వేదిక నాయకురాలు రమణి పాల్గొన్నారు.

## సకాలంలో పూర్తి చేసిన పనులకు బిల్లులు చెల్లింపు

విశాలాంధ్ర - కే కోటపాడు: గ్రామాల్లో సకాలంలో చేపట్టిన అభివృద్ధి పనులకు బిల్లులు చెల్లిస్తామని పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ ఇన్ చీఫ్ బాబు నాయక్ తెలిపారు. మంగళవారం మండలంలోని మేడిచర్ల, సూరెడ్డిపాలెం గ్రామాల్లో పర్యటించి భవనాలను, పలు రోడ్లను పరిశీలించారు. భవనాలు, పంచాయతీరాజ్ రోడ్లు త్వరితగతిన పూర్తి చేయడానికి డివిజనల్, మండల ఇంజనీర్లకు ఆదేశాలు ఇచ్చామన్నారు. ప్రస్తుతం బిల్లులు చెల్లించటానికి నిధుల కొరత లేదన్నారు. మేడిచర్లలో పూర్తిచేసిన రైతు భరోసా కేంద్రం, సచివాలయ భవనం, హెల్త్ క్లినిక్‌లను పరిశీలించారు. అనంతరం ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు తారువలోని క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయన వెంట ఎస్‌సి రవీంద్ర, ఇఇలు శ్రీనివాస్, వీరనాయుడు, ప్రసాద్ డిఈ రమణ తదితరులు ఉన్నారు.

## గిరిజన ఉత్పత్తిదారుల సంఘాన్ని కలెక్టర్ పరిశీలన

విశాలాంధ్ర - జి.మాడుగుల: మండలంలోని యం.నిట్టా పుట్టు గిరిజన రైతు సేవా ఉత్పత్తి దారుల మ్యాక్స్ సొసైటీని కలెక్టర్ సుమిత్‌కుమార్ సీఈఓ పరదాని గంగరాజు సంద ర్శించారు. ఎకో పల్పింగ్, ఎకో సోలార్ డ్రైయింగ్ యూనిట్‌ను సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అంతర్జాతీయ మార్కెట్ ధరలను అనుసరించి గిట్టుబాటు ధరలు కల్పిస్తూ వారి వద్ద నుంచి కాఫీ కొనుగోలు చేయాలని సూచించారు. ఈ సంఘానికి గత సంవత్సరం ఆలిండియా జైవిక్ -2022 అవార్డు లభించిందని తెలిపారు. మార్కెట్ ధరలకు అనుగు ణంగా తమ వ్యవసాయ ఉత్పత్తులు అమ్ముకొని ఆర్థికంగా పురోభివృద్ధి సాధించాలని అన్నారు.

## వికలాంగుడి రేకులషెడ్డు కూల్చేయడం దారుణం

విశాలాంధ్ర - పెందుర్తి: మండలంలోని సరిపల్లి పంచాయతీ రెల్లి కాలనీలో రాజకీయ నాయకుల ఒత్తిడితో వికలాంగుడు బంగారు అప్పారావు రేకుల షెడ్డు కూల్చేయడం దారుణమని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బోని కృష్ణ విమర్శించారు. దళిత సంఘాల నాయకులతో కలిసి మం గళవారం అప్పారావు కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. గత 15 సంవత్సరాలుగా జీవనం సాగిస్తున్న రేకుల షెడ్డు తొలగించడం తగదన్నారు. ప్రభుత్వం స్పందించి తనకు అన్యాయం చేసిన రెవెన్యూ, రాజ కీయ నాయకులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## కోర్టులో ఉన్న భూములకు రిజిస్ట్రేషన్లా...?

విశాలాంధ్ర - అనంతగిరి: వివాదాస్పదంగా కోర్టులో ఉన్న బూరుగ, కోనల గ్రామాలకు సంబంధించిన భూములు మరోమారు రిజిస్ట్రేషన్ అయ్యాయని జెడ్పీటీసీ సభ్యుడు గంగరాజు ఆరోపించారు. ఇప్పటికే సుమారు 38 ఎకరాల భూమిని కొందరు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారన్న వ్యవహారంపై కోర్టులో కేసులు నడుస్తుండగా తాజాగా మరల వేరే వ్యక్తి ఇటీవలే రిజిస్ట్రేషన్ చేసుకున్న వ్యవహారం తమ దృష్టికి వచ్చిందని ఆయన చెప్పారు. ఈ తంతులో రెవిన్యూ సిబ్బంది హస్తం కూడా ఉందని, దీనిపై సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు

## విద్యార్థుల ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు పాటించండి

విశాలాంధ్ర - చింతపల్లి: ఆశ్రమ పాఠశాలలలో విద్యార్థిని విద్యార్థుల ఆరోగ్యం పట్ల వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగులు, సిబ్బంది జాగ్రత్తలు పాటించాలని ఎంపీడీవో లాలం సీతయ్య అన్నారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో మాట్లా డారు. ఏపీ హెల్త్ ఏఎన్ఎం యాప్‌లో ఏఎన్ఎంలు విద్యార్థుల సమస్యలను అప్‌లోడ్ చేయాలన్నారు. అనంతరం పంచాయతీ కార్యదర్శులు, పారిశుధ్య పనులు మెరుగుపడేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ పంచాయతీల కార్యదర్శులు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికులకు సన్మానం

విశాలాంధ్ర - పద్మనాభం: పాండ్రంగి గ్రామ పంచాయతీ 1వ వార్డు సభ్యులు, భారతీయ జనతా పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మహంతి అప్పలరమణ (మహంతి శ్రీనివాస రావు) సంక్రాంతి పండగ సందర్భంగా పారిశుధ్య కార్మికులను సన్మానించి నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. బీజేపీ ముఖ్య నేతలు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఉప్పాడ అప్పారావు, ఉత్తరాంధ్ర సోషల్ మీడియా కన్వీనర్ ప్రసాద్ పట్నాయక్, మండల అధ్యక్షులు ఆర్.శ్రీనివాస్‌రావు, మండల ప్రధాన కార్యదర్శి పి.కృష్ణారావు, యువ మోర్చా అధ్యక్షులు హంస మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించాలి

విశాలాంధ్ర -మునగపాక: టీడీపీ వ్యవస్థాపకుడు దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించడానికి ఏర్పాటు చేస్తున్నామని మండల టీడీపీ అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాసరావు తెలిపారు. స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార భవనం వద్ద నిర్వ హించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అనకాపల్లి జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు ఆడారి మంజు, రాష్ట్ర తెలుగు రైతు ఆర్గనైజింగ్ సెక్రటరీ దాడి ముసిలి నాయుడు, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి భీమర శెట్టి శ్రీనివాసరావు, క్లస్టర్ ఇంచార్జ్ మొల్లేటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారమే లక్ష్యం

విశాలాంధ్ర - యస్.రాయవరం: రాష్ట్రంలో ప్రజా సమ స్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం సఫలీకృతం అయిందని పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు అన్నారు. మంగళవారం మండలంలో ధర్మవరం అగ్రహారం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కాకర దేవి, ఇన్‌చార్జ్ ఎంపీపీ కోన లోవ లక్ష్మి, ఎంపీడీఓ రామచంద్రమూర్తి, ఉప సర్పంచ్ కలిగట్ల మాణిక్యం, వైసీపీ నాయకులు పోలిశెట్టి పెద ఈశ్వరరావు, వెదుళ్ల బంగారి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ హిందీ దినోత్సవం



విశాలాంధ్ర - భీమిలి: పండు నెహ్రూ జీవీఎంసీ హైస్కూల్‌లో ప్రపంచ హిందీ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. తిరుమల శ్రీదేవి హిందీ భాష ప్రాముఖ్యతను వివరించారు. ఆదర్శ హిందీ ప్రేమీ మండలి గౌరవ అధ్యక్షులు గంటా నూకరాజు, ఆదర్శ హిందీ ప్రేమీ మండలి వ్యవస్థాపక అధ్యక్షులు కేఎస్ఆర్ కృష్ణారావు హిందీ భాష మన జాతీయ భాష అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సత్తిరాజు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలకు కనీస వేతనం ఇవ్వాలి

విశాలాంధ్ర - మునగపాక : అంగన్వాడీలకు కనీస వేతనాలు, ఫేస్ యాప్ రద్దు చెయ్యాలని మునగపాక మండల కేంద్రంలో అంగన్వాడీలు సీఐటీయూ ఆధ్వర్యంలో తాహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలియజేసారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు వివి. శ్రీనివాసరావు, ఎస్ బ్రహ్మాజీ మాట్లాడుతూ కేంద్రాలకు మౌలిక వసతులు కల్పించాలని, లబ్ధిదారులకు ఇచ్చే పౌష్టికాహార క్వాంటిటీ పెంచాలని వైఎస్సార్ సంపూర్ణ పోషణ మెనూ చార్జీలు పెంచాలని, అంగన్వాడీలకు సెంటర్ల పర్యవేక్షణ పేరుతో వేధింపులు ఆపాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీలు సెంటర్ పరిధిలోని పేద గర్భిణీలు, బాలింతలు, చిన్న పిల్లలకి అనేక సేవలు అందిస్తున్నారు. అంగన్వాడీలకు ఇచ్చిన ఫోన్లు పనిచెయ్యడం లేదు. గ్రామాల్లో నెట్ సౌకర్యం ఉండటం లేదు. ఫేస్ యాప్ డౌన్లోడ్ చేసుకోవాలని అధికారులు ఒత్తిడి చేస్తున్నారు. ఇది అమలు చెయ్యడం సాధ్యం కాని పని. రాష్ట్ర ప్రభుత్వం వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకాన్ని అమలు చేస్తున్న మెనూకు తగిన విధంగా మెనూచార్జీలు, సరుకుల క్వాంటిటీ పెంచలేదు. ఇప్పటికీ పౌష్టికాహారంలో ఇచ్చే మెనూ నిమిత్తం ఒక్కొక్క పిల్లవాడికి కేవలం 5గ్రాముల నూనె, 15గ్రాములు నాశిరకం కందిపప్పు ఇస్తున్నారు. కొన్ని ప్రాజెక్టులలో గత 2 నెలల నుండి ఆయిల్, పప్పు ఇవ్వలేదు. గ్యాస్ ధరలు, నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. అంగన్వాడీల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవటం లేదు. ఉద్యోగభద్రత లేదు. అంగన్వాడీ సెంటర్లను రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా సచివాలయాల పర్యవేక్షణలో చేయాలని నిర్ణయించారు. అంగన్వాడీలను అవమానిస్తూ వేధింపులకు గురిచేస్తున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల మీద పనిభారం తగ్గించాలని, వేధింపులు ఆపాలని క్రింది సమస్యలు పరిష్కారం చెయ్యాలని కోరుతున్నాం. ర్యాలీలు, సభలను నిషేదిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీఓ నెం. 1ని రద్దు చెయ్యాలి. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ నాయకులు వి. అంజలీ, అరుణ, హేమ, ఉమ తదితరులు పాల్గొన్నారు.

# వంచించిన వైకాపాను సాగనంపే సమయం దగ్గర పడింది

**తెదేపా పాడేరు నియోజకవర్గం ఇంచార్జ్ గిడ్డి ఈశ్వరి**

విశాలాంధ్ర - చింతపల్లి : బ్రతుకులు మారాలన్నా, అభివృద్ధి పనులు జరగాలన్నా వంచించిన వైకాపాను సాగనంపి మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును మళ్ళీ ముఖ్యమంత్రిని చేసుకోవడం ఒక్కటే మార్గమని ఆ సమయం కూడా దగ్గర పడిందని పాడేరు మాజీ శాసనసభ్యురాలు, తెదేపా పాడేరు నియోజకవర్గం ఇంచార్జ్ గిడ్డి ఈశ్వరి అన్నారు. మండలంలోని శివారు పంచాయతీలైన అంజలి శనివారం కిటుముల పంచాయతీలలో మంగళవారం ఆ పార్టీ మండల అధ్యక్షుడు కిలో పూర్ణచంద్రరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆమె ఆయా పంచాయతీలలోని వంట్ల మామిడి, పకాబు, బౌడ తదితర గ్రామాలలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమాలలో ఆ పంచాయతీలలో వంట్లమామిడికి చెందిన వైకాపా కార్యకర్తలు 25, పకాబు గ్రామానికి చెందిన 50, బౌడ గ్రామానికి చెందిన 25 మంది తెదేపాలో చేరారు. వారందరికీ ఆమె పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాదయాత్రలో ఒక్క అవకాశం అంటూ ప్రజలను వంచించి అధికారంలోకి వచ్చిన వైకాపా కేవలం నాలుగేళ్ల వ్యవధిలోనే ప్రజలు విసుగు చెందే విధంగా పరిపాలన సాగించి సామాన్య ప్రజల సహనానికి పరీక్షగా మారిందన్నారు. ఇటువంటి ప్రభుత్వాన్ని సాగనంపే సమయం దగ్గర పడిందని ఆమె జోష్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు దేపూరి వెంగళయ్య, జ్ఞానేశ్వరి, శ్రీధర్, ఆనంద్, ఖాసిం వలి, అప్పారావులతో పాటు అధిక సంఖ్యలో పార్టీ నాయకులు కార్యకర్తలు ఆయా గ్రామస్తులు పాల్గొన్నారు.

## అలుగు వాగు ప్రాజెక్టు పనులు వెంటనే చేపట్టాలి : సీపీఐ

విశాలాంధ్ర - ఎటపాక : అలుగు వాగు ప్రాజెక్టు పనులు వెంటనే చేపట్టాలని సీపీఐ నాయకులు పేర్కొన్నారు. మంగళవారం ఎటపాక మండలంలోని జిన్నెగటట్టులో సీపీఐ శాఖా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కందుకూరి స్వర్ణ, గిరిజన సమాఖ్య మండల అధ్యక్షుడు వాసంరాము లు మాట్లాడుతూ అలుగువాగు ప్రాజెక్టు కాలవ పూడిక తీత పనులు చేపట్టి తక్షణమే పంటలకు నీటి సదుపాయం కల్పించాలని, మరమ్మత్తులకు గురైన సోలార్ మంచినీటి పంపు రిపేర్ చేయాలని, తామరపురుగు వల్ల నష్టపోయిన మిర్చి రైతులకు ఎకరాకు 50 వేలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. పోలవరం వరదలకు దెబ్బతిన్న ఇళ్ళకు ప్రభుత్వం ప్రకటించిన పరిహారం వెంటనే చెల్లించాలని, పక్కా ఇళ్ళు మంజూరు చేయాలని ,ఎటపాక మండలంలోని మొదటి నోటిఫికేషన్ ఇచ్చిన పోలవరం ముంపు భూములకు తక్షణమే రెండో నోటిఫికేషన్ ఇచ్చి పరిహారం చెల్లించాలన్నారు.లేదంటే నిరాహారదీక్షలు చే పడతామని హెచ్చరించారు. జిన్నెగట్టలో జలజీవన్ పైప్ లైన్ పనులు చెపట్టాలని, రేషన్ కార్డులు అసైన్డ్, పోడు భూముల కు పట్టాలు తదితర సమస్యలు పరిష్కారించాలని అన్నారు. ప్రజలు తమ సమస్యలు నిరసన ద్వారా తెలియజేసే హక్కు రాజ్యాంగం కల్పించిందని దాన్ని కాలరాసే విధంగా తెచ్చిన జీవోనెం.1 తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కంటేరాజు, మండల కార్యదర్శి ఎలిశాల నాగరాజు, మాజీ సర్పంచ్ దానె ధర్మరాజు, సున్నం శ్రీను, రవి, లక్ష్మీ, అన్నపూర్ణ చిట్టెమ్మ, రాజు భద్రయ్య, ధుర్గ తదితరులు పాల్గొన్నారు.

## మారేపల్లిలో 'గడప గడపకు మన ప్రభుత్వం'



విశాలాంధ్ర - దేవరాపల్లి : మండలంలో మారేపల్లి గ్రామ సచివాలయం లో గడపగడపకు కార్యక్రమంలో డిప్యూటీ సీఎం, పంచాయతీ రాజ్‌శాఖ మంత్రి బూడి ముత్యాల నాయుడు మంగళవారం పర్యటించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ మత్స్య శాఖ ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకం లో భాగంగా మారేపల్లి గ్రామంలో బూడి ముత్యాల నాయుడు చేతులు మీదుగా 17 మందికి మోటార్ సైకిళ్ళను మాడుగుల, చీడికాడ, దేవారపల్లి,కోటపాడుమండలాల లబ్ధిదారులకు ఇవ్వడం జరిగింది. గ్రామ ప్రజల నీటి అవసరాల కోసం 49 లక్షల రూపాయలతో ఇంటింటికీ కుళాయిలు ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి తెలిపారు. 40 లక్షల రూపాయలతో నిర్మించిన లక్షలు గ్రామ సచివాలయం భవనాన్ని, 17.50 లక్షలు రూపాయలతో వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్ భవనాన్ని మంత్రి ప్రారంభించారు. అనంతరం 3లక్షల చేప పిల్లలను రైవాడ జలాశయం లో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఏమ్‌పిడిఓ సిహెచ్ సుబ్బలక్ష్మి, మండల ఎంపీపీ రాజేశ్వరీ భాస్కరరావు, జెడ్పీటీసీ కర్రి సత్యం, ఆవుగడ్డ రామమూర్తి నాయుడు, పార్టీ అధ్యక్షులు బూరె బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

## అఖిలభారత మహాసభలో కార్మికుల సమస్యలపై చర్చ

విశాలాంధ్ర - అరకులోయ : సిఐటియు ఆధ్వర్యంలో ఈనెల 18వ తేదీ నుండి 22వ తేదీ వరకు బెంగుళూరులో జరగనున్న అఖిలభారత 17వ సిఐటియు మహాసభలలో కార్మికుల పోరాటాలపై వారు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చిస్తామని సిఐటియు జిల్లా కార్యదర్శి ఉమామహేశ్వరరావు, అధ్యక్షులు పి.బాలదేవ్, మండల అధ్యక్షులు ప్రభుదాస్ అన్నారు. మంగళవారం వారు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కార్మికులు అనేక సమస్యలను ఎదుర్కొంటూ వాటి పరిష్కారానికి పోరాటాలు చేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల్లో ఎటువంటి స్పందన కానరావడం లేదన్నారు. పోరాటాలు అనిచివేసేందుకే వైసీపీ ప్రభుత్వం జీవో నెంబర్ 01 ప్రవేశపెట్టిందని వైసీపీ తీరుపై వారు మండిపడ్డారు. రాష్ట్ర పంచాయతీ జాతీయ రహదారులు పై ఎటువంటి సభలు సమావేశాలు పెట్టకూడదని పోరాటాలు చేయకూడదని జీవో 01 తీసుకురావడం విచారకరమన్నారు. ఈ జీవో తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే జీవో నెంబర్ 01 కాపీని దగ్ధం చేశారు.

## వివాహేతర సంబంధాల కారణంగా మహిళ హత్య

విశాలాంధ్ర - అచ్యుతాపురం : వివాహేతర సంబదాల కారణంగా హరిపాలెం గ్రామంలో ఎడ్ల ఉమాకుమారి (43) హత్యకు గురైనట్లు డిఎస్‌పి వి.శ్రీనివాసరావు తెలిపారు. వివరాల్లోకి వెళ్తే పోలీసులు తెలిపిన ప్రకారం శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాలి మండలం బోరుబాద గ్రామానికి చెందిన ఎడ్ల ఉమాకుమారి, ఇది వరకే వివాహమై ఒక పాప, బాబు ఉన్న శ్రీకాకుళం జిల్లా రాజాం మండలం అంతకాపల్లి గ్రామానికి చెందిన తాపీ మేస్త్రి ఆబోతుల సత్యనారాయణతో సహజీవనం చేస్తున్నట్లు తెలిపారు. ఇదివరలో మొదటి భార్య కుమార్తె పెళ్ళీడుకు రావడంతో తండ్రి భాద్యతలు అవసరమై సత్యనారాయణను తన మొదటి భార్య దగ్గరకు వెళ్లేందుకు ఉమా కుమారి నిరాకరించడంతో ఆమెను మంగళవారం వేకువజామున నిద్రలో ఉండగా దిండుతో ముఖంపై గట్టిగా ఆనించడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు వారు తెలిపారు. అనంతరం హత్యను ఆత్మహత్యగా చిత్రీకరించేందుకు ఫ్యాన్‌కు చీర కట్టి ఉమాకుమారి ఆత్మహత్య చేసుకుందని పోలీసులకు తెలిపినప్పటికీ వారి ప్రాథమిక విచారణలో హత్య చేసినట్లు ముద్దాయి అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు.

## 18 నుంచి మత్స్యకార సమస్యలపై పాదయాత్ర

**వంగలపూడి అనిత**

విశాలాంధ్ర - యస్. రాయవరం : ఈ నెల 18 తేదీ నుంచి పాయకరావుపేట నియోజకవర్గంలో మత్స్యకారుల సమస్యలపై పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు టిడిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత అన్నారు. మంగళవారం అడ్డురోడ్డు టిడిపి ఆఫీస్‌లో జరిగిన మత్సకారుల సమావేశంలో రాష్ట్ర తెలుగు మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత మాట్లాడుతూ ఈ సైకో సీఎం పాలనలో రాష్ట్రానికి మత్సకారుల కు ఇదేమి కర్మ అనే కార్యక్రమం ఈ నెల 18 న పాయకరావుపేట మండలం పాల్మన్న పేట గ్రామం నుంచి ప్రారంభం అయి యస్. రాయవరం మండలం బంగారమ్మ పాలెం వరకు జరుగుతుందని అన్నారు. ప్రతి మత్సకార గ్రామం వెళ్లి గత మూడున్నర ఏళ్లలో వాళ్ళు పడుతున్న ఇబ్బందులు చూసి వాళ్ళ సమస్యలు తెలుసుకోవడానికి పాద యాత్ర చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రటరీ లాలం కాశి నాయుడు, రాయవరం మండలం పార్టీ అధ్యక్షుడు అమలకంటి అబద్ధం, నక్కపల్లి, పాయకరావుపేట అధ్యక్షులు కె.వెంక టేష్. పెద్దిరెడ్డి చిట్టి బాబు, మత్స్యకార నాయకులు గోసల తాతారావు తదితరులున్నారు.

## బాదములతో ఆరోగ్యం

విశాలాంధ్ర - విశాఖ సిటీ : రానున్న హార్వెస్ట్ తదితర పండుగలు సందర్భంగా ఇచ్చే బహుమతులలో బాదములను ఉండేలా చూసుకోవాలని పలువురు ఆరోగ్య రంగ నిపుణులు పిలుపు నిచ్చారు. స్వీట్లతో కూడిన బాక్స్ అందించడంకు బదులుగా ఓ బాక్స్ బాదములను అందించవచ్చునని, బాదములంటేనే చక్కటి ఆరోగ్య బహుమతి అన్నారు. బాదములలో మెగ్నీషియం, రాగి, డైటరీ ఫైబర్, అధిక ప్రోటీన్‌లు ఉంటాయని, వీటితో పాటుగా రోగ నిరోధక శక్తి పెంపొందించే యాంటీ ఆక్సిడెంట్ విటమిన్ ఈ కూడా ఉందని, బాదములలో అన్‌శాచురేటెడ్ ఫ్యాట్ కూడా అధికంగా ఉందని వివరించారు. న్యూట్రిషన్ వెల్‌నెస్ కన్సల్టెంట్ షీలా కృష్ణ స్వామి, సినీ నటి నిషా గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాలాజీ పబ్లిక్ స్కూల్లో సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర - పెందుర్తి : జీవీఎంసీ 93 వ వార్డు గోపాల పట్నం బాలాజీ పబ్లిక్ స్కూల్లో సంక్రాంతి వేడుకలు మంగళ వారం అట్టహాసంగా జరిగాయి. పాఠశాల సంచాలకుడు మండవ ప్రణీత్ ఈ కార్య క్రమాన్ని ప్రారంభించగా ప్రధానోపాధ్యాయులు హేమ ఆధ్వర్యంలో విద్యార్థినీ, విద్యార్థులు రంగవల్లులు, భోగిమంటలు, బొమ్మల కొలువులు, పతంగుల విహంగాలతో సందడి చేశారు. సంక్రాంతి ప్రాశస్త్యాన్ని ఉపాధ్యాయులు విద్యార్థులకు ఉపదేశించారు. కార్యక్రమంలో కోఆర్డినేటర్ కృష్ణారావు సహా ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు ప్రారంభం

విశాలాంధ్ర - నర్సీపట్నం : నర్సీపట్నం పెద్ద బొడ్డేపల్లి 13వ వార్డుకు చెందిన మున్సిపల్ కార్యాలయం నకు వెళ్లే మార్గంలో పదమూడు లక్షల 50 వేల రూపాయలతో నిర్మించిన సీసీ రోడ్డును శాసనసభ్యులు పెట్ల ఉమా శంకర్ గణేష్ మంగళవారం ప్రారం భించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీలోని రోడ్లను అభివృద్ధి పరచడంలో భాగంగా సీసీ రోడ్లు నిర్మిస్తున్న మన్నారు. మున్సిపాలిటీ చైర్మన్ ఆదిలక్ష్మి, వైస్ చైర్మన్ తమరాన అప్పలనాయుడు, కౌన్సిలర్ సుబ్బలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ కనకారావు, కోఆప్షన్ సభ్యులు షేక్ రోజా, తదితరులు పాల్గొన్నారు.

## సందడిగా తారుమారు సంత

విశాలాంధ్ర - జి.మాడుగుల : సంక్రాంతి పండగ నేపథ్యంలో తారుమారు సంతలో గిరిజనులతో సందడి నెలకొంది. సర్పంచ్ కిముడు రాంబాబు ఆధ్వర్యంలో తూనికలు, కొలతలు, చిరు ధాన్యాల గూర్చి వ్యాపా రులను అడిగి తెలుసుకున్నారు. 17 పంచాయతీల నుండి గిరిజనులు ఈ తారుమారు సంతకు రావడంతో కిక్కిరిసిపోయింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నుర్మని, మచ్చ కొండం నాయుడు, గబ్బాడి సన్యాసి దొర, ఎంపీటీసీ, జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ నాగూర్ బాబు, అధికార ప్రతినిధి కోరాబు కొండబాబు, సీనియర్ నాయకులు పాంగి రామకృష్ణ, మత్స్యరాస మత్యరాజు, రాష్ట్ర టీచర్స్ యూనియన్ కన్వీనర్ కొండపల్లి సాయి, అడపా బాబురావు పాల్గొన్నారు.

## మున్సిపాలిటిలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'

విశాలాంధ్ర - యలమంచిలి : పట్టణ మున్సిపాలిటీలో టీడీపీ ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్య క్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా రామ్మూర్తి నగర్, బ్యాంక్ కాలనీలో ప్రతీ ఇంటికి వెళ్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు గొర్లె శివన్నారాయణ (నానాజీ),జిల్లా సహాయ కార్యదర్శి ఆర్ ఎస్ నాగేశ్వరరావు, టౌన్ ఐటిడిపి పెయ్యల రామకృష్ణ, క్లస్టర్ ఇంచార్జ్‌లు ఆదిమూర్తి, శ్రీనివాసరావు,పట్టణ ఉపాధ్యక్షులు బాబురావు, సుబ్బయ్య నాయుడు, సాగర్ హుస్సేన్, రాము, రమణబాబు, అర్జున మూర్తి, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## సొంత గ్రామాలకు పయనమైన విద్యార్థులు

విశాలాంధ్ర - సీలేరు : విద్యార్థులకు సంక్రాంతి సెలవులు ఇవ్వడంతో వారి సొంత గ్రామాలకు పయనమయ్యారు. సొంత గ్రామాలకు వెళ్లేందుకు ఎంతో ఉత్సాహంతో సీలేరు మార్కెట్ సెంటర్‌కు చేరుకొని సందడి చేశారు. జీకేవీధి మండలం సీలేరు సమీపంలో ఉన్న గురుకుల బాలికల ఆశ్రమ పాఠశాల తదితర పాఠశాల విద్యార్థులు వారి సొంత గ్రామాలు వెళ్లేందుకు సీలేరు మెయిన్ రోడ్డులో బారులుతీరి బస్సు కోసం నిరీక్షించారు. నర్సీపట్నం డిపోకు చెందిన పాసింజర్ బస్ సర్వీస్ సీలేరులో సాయంత్రం నాలుగు గంటలకు రావడంతో బస్సు ఎక్కేందుకు విద్యార్థులు పోటీపడ్డారు. ఈ బస్సు తప్పితే తర్వాత ఏ బస్సు సౌకర్యాలు లేవు. రాత్రి 9, 11 గంటల వరకు నైట్ సర్వీసులు తప్ప ముందుగా ఎటువంటి బస్సు సౌకర్యం లేకపోవడంతో ఎలాగైనా వారి గ్రామం చేరుకోవాలని ఉద్దేశంతో విద్యార్థులు బస్సు ఎక్కి పయనమయ్యారు.

# జీఓ 21 ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు

## జోన్- 2 కార్యాలయం వద్ద సీఐటీయూ నిరసన



విశాలాంధ్ర - పీఎంపాలెం : మున్సిపల్ కార్మికుల పై రాష్ట్రం లో వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం పోలీసులను ప్రయోగించి అక్రమ అరెస్టులు చేయించిందని, ఇటువంటి చర్యలను వివిధ సంఘాలతో పాటు ప్రజలందరూ వ్యతిరేకించాలని సీఐటీయూ మధురవాడ జోన్ కమిటీ కోరింది.మన రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, ప్రభుత్వం ప్రజా స్వామ్యన్ని కూని చేసే విధంగా జీఓ 1 తీసుకొచ్చిందని సీఐటీయూ నాయకులు విమర్శించారు. మున్సిపల్ కార్మికుల అక్రమ అరెస్టులు కండిస్తు, జీఓ 1 నీ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళ వారం మధురవాడ జోనల్ కార్యాలయం వద్ద కార్మికులతో కలిసి నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో ప్ల కార్డులు ప్రదర్శించి, జీఓ 1నీ, మున్సిపల్ కార్మికుల అక్రమ అరెస్టులను ఖండిస్తూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సోమవారం నిర్వహించిన మున్సిపల్ కార్మికుల ఒక రోజు సమ్మె జయప్రదం అయ్యిందని తెలియజేశారు. ఇప్పటికైనా చట్ట, న్యాయ బద్దంగా కార్మికులకు రావలసిన ప్రయోజనాలు ఏవైతే వున్నాయో వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేకపోతే నిరవధిక సమ్మెకు వెళతామని తెలియ జేశారు. వైయస్ ఆర్‌టియు ప్రభుత్వం ప్రజా స్వామ్యానికి వ్యతిరేకంగా తీసుకొచ్చిన జీఓను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే ప్రజాగ్రహానికి గురికాక తప్పదని హెచ్చ రించారు. రద్దు చేయకపోతే భవిష్యత్తులో ఉద్యా మాలతోనే ప్రజలు బుద్ది చెపుతారని తెలియ జేశారు. ఈ కార్య క్రమంలో సీఐటీయూ జోన్ నాయకులు పి.రాజు కుమార్, డి.కేఅప్పల రాజు, యూని యన్ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ఎంవి ప్రసాద్, సీహెచ్ శేషుబాబు, కే.నాగరాజు, ఎస్.రామాప్పడు, జి.విజయ్, కే.కొండమ్మా, ఎం.ఆదిలక్ష్మి, నర్సింగ్ రెడ్డి పాల్గొన్నారు.

## దొంగతనాలు జరగకుండా ప్రజలు సహకరించాలి : సీఐ అప్పలరాజు

విశాలాంధ్ర - పాయకరావుపేట రూరల్ : పాయకరావుపేటలో దొంగతనాలు జరగకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండి సహకరించాలని సీఐ వి.అప్పలరాజు కోరారు. సంక్రాంతి పండగ సెలవుల ఉన్న నేపథ్యంలో చాలా మంది ప్రజలు ఇతర ప్రాంతాలకు వెళుంటారని, అటువంటి ముందుగా పోలీస్‌స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని కోరారు. అటువంటపుడే వారి ఇంట్లో దొంగతనాలు జరగకుండా చర్యలు తీసుకోగలమని తెలిపారు. అలాగే ఊర్లు వెళ్లే ప్రజలు వారి ఇళ్లలో విలువైన బంగారు ఆబరణాలు, నగదు ఇంట్లో ఉంచవద్దని తెలిపారు. వారి వెంటగాని, లాకర్, ఇతర చోట్ల బద్రపరుచుకోవాలని తెలిపారు. బంగారు మెరుగు పెడతామని వచ్చిన వారితో జాగ్రత్తగా ఉండి పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. రాత్రి సమయంలో ఇంటి బయట ద్విచక్ర వాహనాలు ఉంచవద్దని, వాహనాలు చోరీ గురయ్యే అవకాశం ఉందని తెలిపారు. సంక్రాంతి పండుగ పురస్కరించుకొని గ్రామాల్లో కోడిపందాలు, పేకాటలు ఆడితే వట్టుకొని కేసులు నమోదు చేస్తామని సీఐ అప్పలరాజు హెచ్చరించారు.

## శ్రీ చైతన్య పాఠశాలలో సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర - కొమ్మాది : మధురవాడ బక్కన్నపాలెం రోడ్‌లో ఉన్న శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో సంక్రాంతి సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి. తెలుగుదనం ఉట్టి పడేలా విద్యార్థినీ విద్యార్థులు తమ వస్త్రధారణ, వేషధారణతో అందరినీ ఆకట్టుకున్నారు. హరిదాస్ వేషధారణ, సంస్కృతి సంప్రదాయాలు కళ్ళకు కట్టినట్లు అద్భుతంగా విద్యార్థులు ప్రదర్శించారు. సంక్రాంతి పండుగ యొక్క విశిష్టతను గురించి పాఠశాల ప్రిన్సిపల్ సందీప్ విద్యార్థులకు తెలియజేస్తూ, అడుగంటిపోతున్న సంస్కృతి సంప్రదాయాలను రాబోయే తరాలు కాపాడాలని తెలియజేశారు. ప్రీ ప్రైమరీ, ప్రైమరీ విద్యార్థుల చేత ప్రదర్శింపబడిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో భాగంగా ఉత్తరాంధ్ర శ్రీ చైతన్య పాఠశాలల ఏ.జీ.ఎం. సురేష్, పాఠశాల రీజినల్ ఇన్చార్జ్ అహమ్మద్ అలీ విద్యార్థులకు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమానికి ప్రైమరీ రీజినల్ కో-ఆర్డినేటర్ శైలజ, వైస్ ప్రిన్సిపల్ ఉమామహేశ్వరరావు, ప్రైమరీ ఇన్చార్జ్ దుర్గ, ప్రీ ప్రైమరీ ఇన్చార్జ్ దీప్తి మరియు ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులకు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

## నిరుపేదలకు వస్త్రాలు పంపిణీ

విశాలాంధ్ర - నాతవరం : ఏజెన్సీ గ్రామాల్లో వస్త్రాలు పంపిణీ చేసి గిరిజనులను ఆనందింపచేశామని అపొస్తులు డిడిఎస్.మనోహరరాజు పేర్కొన్నారు. తెలంగాణా రాష్ట్ర పాస్టర్స్ యూనియన్ సెక్రటరీ గోనె సాల్మన్‌రాజు సమకూర్చిన వస్త్రాలు, వృద్ధులకు దుప్పట్లను మండలంలోని సుందరకోట, సిరిపురం, తొరడ, మాసంపల్లి, నాతవరం రామారాజుపేట గ్రామాల్లో నిరుపేదలకు వీటిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మనోహరరాజు మాట్లాడుతూ అల్లూరు జిల్లా, అనకాపల్లి జిల్లాలోని 20 గ్రామాల్లో 500 మంది గిరిజనులకు దుప్పట్లు, మహిళలకు చీరలు పంపిణీ చేశామన్నారు. ఈ గ్రామాల్లో క్రిస్మస్ కార్యక్రమాలు నిర్వహించి గ్రామస్తులకు భోజనాలు ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో సుందరకోట సర్పంచ్ కొండపల్లి రాజు, నాతవరం పాస్టర్ కే.జీవన్ తిమోతి, తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీల గొడవలు పెట్టడానికి చూస్తున్నారు

విశాలాంధ్ర - మాకవరపాలెం : టీడీపీ కంచు కోటైనా శెట్టిపాలెం, జెడ్.గంగవరం, భీమబోయినపాలెం మూడు పంచాయతీల్లో గొడవలు పెట్టడానికి ఎంపిపి మైండ్ గేమ్ ఆడుతున్నారని మండల టీడీపీ అధ్యక్షులు ఆర్‌వై.పాత్రుడు అన్నారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో గొడవలు సృష్టించి తద్వారా లాభం పొందాలని చూస్తున్నారని ఆరోపించారు. గంగవరం సర్పంచ్ దుంగల వెంకటరమణ మాట్లాడుతూ ఎంపిటిసి ఎన్నికల్లో తాను, నా సోదరుడు డబ్బులు తీసుకున్నట్లు నిరూపిస్తే సర్పంచ్‌గా రాజీనామా చేస్తానని, నిరూపించకపోతే ఎంపిటిసిగా రాజీనామా చేస్తారా అని ఎంపిపి సత్యనారాయణకు సవాల్ విసిరారు.. టీడీపీ పార్టీ ప్రెసిడెంట్ నారాయణరావు మాట్లాడుతూ జరిగిన ఎంపిటిసి ఎన్నికల్లో డబ్బులు తీసుకోలేదని శివాలయంలో ప్రమాణానికి తాను సిద్ధమని, మీరు సిద్ధమా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో శెట్టిపాలెం సర్పంచ్ అల్లు రామునాయుడు, సీనియర్ నాయకులు జోగిపాత్రుడు పాల్గొన్నారు.

## ఐఎన్‌టీయూసీ క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - మల్కాపురం : 2023 జిల్లా ఐఎన్టియుసి క్యాలెండర్ను మాజీ అధ్యక్షులు మరియు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కనీస వేతనాల మాజీ చైర్మన్ కే బలరాం (95) ప్రస్తుత. జిల్లా అధ్య క్షులు మంత్రి రాజశేఖర, జిల్లా ప్రధాన కార్యదర్శి బోగ విల్లి నాగభూషణం, ఇండియన్ నేవీ సివిల్ ఎంప్లాయిస్ మాజీ ప్రధాన కార్యదర్శి బి ఎస్ ప్రకాష్ రావు, కార్య నిర్వాహక అధ్యక్షులు బి.తాతారావు మరియు కే పెద్ద రాజు మొదలవారు పాల్గొని క్యాలెండర్ ఆవిష్కరణతో పాటు కార్మికులందరికి శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మిక, ప్రజా వ్యతిరేక కార్యక్రమాలు నిర్వహిస్తుందని, భారతదేశ ప్రజల సంపదలైన ప్రభుత్వ సంస్థలను ఒక్కొక్కటి అమ్ముకుంటూ పోతున్నాడని, కార్మికులకు అనుకూలంగా ఉన్న చట్టాలన్నిటిని మార్చివేసి, కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా నాలుగు కార్మిక కోడ్లను తీసుకువచ్చి కార్మికులకు ఎనలేని ద్రోహం చేశారని, ఈ విషయమే అన్ని కార్మిక సంఘాలు కలిసికట్టుగా పోరాటానికి సిద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఏస్ ఈవీ డెలివరీలను ప్రారంభించిన టాటా మోటార్స్

విశాలాంధ్ర - విశాఖ సిటీ : భారతదేశ అతిపెద్ద వాణిజ్య వాహన తయారీ సంస్థ అయిన టాటా మోటార్స్ నేడిక్కడ, భారతదేశ అత్యంత అధునాతన, జీరో ఎమిషన్, ఫోర్ వీల్ చిన్నతరహా వాణిజ్య వాహనాల్లో సరికొత్త ఏస్ ఈవీ ఇంట్రా-సిటీ కార్గో ట్రాన్స్ పోర్ట్‌కు సుస్థిరదాయకత మొబిలిటీ పరిష్కారాలు అందించడంలో గణనీయ ముందడుగు వేసింది. అగ్రగామి ఇ-కామర్స్, ఎఫ్ఎంసీజీ, కొరియర్ కంపెనీలు, వాటి లాజిస్టిక్ సర్వీస్ ప్రొవైడర్లు అయిన అమెజాన్, డెలివరీ, డీహెచ్ఎల్ (ఎక్స్ ప్రెస్ అండ్ సప్లయ్ చెయిన్), ఫెడ్ ఎక్స్, ఫ్లిప్ కార్ట్, జాన్సన్ అండ్ జాన్సన్ కన్స్యూమర్ హెల్త్, మూవింగ్, సేఫెక్స్ ప్రెస్, ట్రెంట్ లిమిటెడ్‌లకు విప్లవాత్మక ఏస్ ఈవీలు డెలివరీ చేయబడ్డాయి. దాని వినియోగదారులతో కలసి మరింతగా అభివృద్ధి చేయబడి, 2022 మేలో ఆవిష్కరించబడిన నూతన ఏస్ ఈవీ క్షేత్రస్థాయిలో మార్కెట్ ట్రయల్స్‌ను విజయవంతంగా పూర్తి చేసింది. శ్రద్ధగా క్యూరేట్ చేయబడిన ఎకో సిస్టమ్ మద్దతు కలిగిన ఏస్ ఈవీ ఇబ్బందిరహిత ఇ-కార్గో మొబిలిటీకి సమగ్ర పరిష్కారంతో, 5-ఏళ్ల సమగ్ర మెయింటెనెన్స్ ప్యాకేజ్ తో వస్తుంది. 100 శాతం అప్ టైమ్ పటిష్ఠ పనితీరు కొనుగోలుదారుల నుంచి అమిత ఆదరణ పొందింది.

## సంక్రాతి పండగకి కార్మికులు, ఉద్యోగులు పస్తులు లేనా?



విశాలాంధ్ర - అనకాపల్లి : జిల్లాలో వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేస్తున్న అధికారులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, విశ్రాంత అధికారులు, సిబ్బంది వారి కుటుంబాలు సంక్రాతి పండక్కి పస్తులతో ఉండాల్సిందేనా ? అని ఏఐటీయూసీ అనకాపల్లి జిల్లా కో కన్వీనర్ కోన లక్ష్మణ ప్రశ్నించారు. మంగళవారం జరిగిన విలేఖరుల సమావేశం లో ఆయన , ఏఐటీయూసీ నాయకులు బోయిన. గోవిందా తో కలిసి మాట్లాడుతూ ఉద్యోగులు, సమస్యలు పరిష్కారం చేయాలని విజయవాడ లో నిరసన తెలిపారని అక్కసు తో అప్పటి నుంచి జగన్ ప్రభుత్వం ఉద్యోగులు, కార్మికులు పై కక్ష సాధింపు చర్యలు చేస్తున్నారని అన్నారు.ప్రభుత్వంఇప్పటికైన జీతాలు చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## నాణ్యతా ప్రమాణాలపై దృష్టి : ఎడెల్వీస్ టోకియో

విశాలాంధ్ర - విశాఖపట్నం : దీర్ఘకాలిక వృద్ధి కోసం నాణ్యతా ప్రమాణాలు బలోపేతం చేయడంపై దృష్టి సారించామని ఎడెల్వీస్ టోకియో లైఫ్ ఇన్సూరెన్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సుబ్రజిత్ ముఖోపాధ్యాయ తెలిపారు. ఈ లక్ష్యం దిశగా కస్టమర్, పంపిణీదారుల ఆనందం కోసం ప్రాసెస్ ఆప్టిమైజేషన్‌కు ప్రాధాన్యతనిస్తోందని పేర్కొన్నారు. ప్రాథమికంగా నాలుగు నాణ్యతా ప్రమాణాలు కలవన్నారు. అవి క్లెయిమ్ సెటిల్‌మెంట్ రేషియో, పెర్సిస్టెన్సీ రేషియో, గ్రీవెన్స్ రేషియో, నెట్ ప్రమోటర్ స్కోర్ (ఎన్పీఎస్) మా వ్యాపార పటిష్టతకు సూచికలుగా ఉన్నాయన్నారు. మా రిస్క్ మేనేజ్‌మెంట్ పద్ధతులను బలోపేతం చేయడానికి, నాణ్యమైన వ్యాపారం సోర్సింగ్ ప్రారంభించేందుకు కృషి చేస్తున్నామన్నారు. కస్టమర్, డిస్ట్రిబ్యూటర్ అనుభవాన్ని మెరుగుపరచడానికి డిజిటల్ ఎనేబుల్‌మెంట్‌ను కీలక లివర్‌గా కూడా చూస్తున్నామని తెలిపారు. నాణ్యత ప్రమాణాల మెరుగుదలను మినహాయించి, జీవిత బీమా సంస్థ ఉత్పత్తులలో ఆవిష్కరణ సంప్రదాయాన్ని కొనసాగించడంపై కూడా దృష్టి సారించామన్నారు. కస్టమర్‌లు బీమాలో కొనుగోలు, ఆన్‌బోర్డింగ్‌ను ఎదుర్కొంటున్న విధానాన్ని వ్యక్తిగతీకరించడం ఆధునికీకరించడంపై దృష్టి కేంద్రీకరించామన్నారు.

## అంతర్ జిల్లాల హాకీ పోటీలకు పట్టణ క్రీడాకారులు

విశాలాంధ్ర - యలమంచిలి : ఈ నెల జనవరి 11 నుండి 13 వరకు ఏలూరులోని సి ఆర్ ఆర్ ఇంజనీరింగ్ కాలేజీ ఆవరణలో హాకీ ఆంధ్రప్రదేశ్ వారి 13వ అంతర్ జిల్లాల సీనియర్ ఉమెన్ ఛాంపియన్షిప్ 2023లో జరగనున్న పోటీలకు మంగళవారం నాడు అనకాపల్లి జిల్లా యలమంచిలి నుంచి బయలుదేరిన హాకీ జట్టుకు అనకాపల్లి జిల్లా హాకీ అసోసియేషన్ కన్వీనర్ లెజెండరీ హాకీ క్లబ్ చైర్మన్ ఆడారి వీరునాయుడు స్పాన్సర్ చేసిన టీషర్టులు అందజేశారు.